కర్నూలు | నంద్యాల
వార్త
11 సెప్టెంబర్ , 2023 సోమవారం పేజీలు 4

# రాజారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి చంద్రబాబును ఏమీ చేయలేకపోయారు

**- చంద్రబాబునాయుడి అనుభవం ముందు జగన్ ఎంత...**
**- మాజీ కేంద్ర మంత్రి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి**



**ఆదోనిటౌన్, సెప్టెంబర్10, ప్రభాతవార్త ;** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం ఎంతో నిష్టతో కృషి చేసుత న్ను చంద్రబాబునాయుడిని అంతం చేయాలని, రాజ్యాధికారం లేకుండా చేయాలని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తాత రాజారెడ్డి, తండ్రి రాజశేఖర్‌రెడ్డి ఎన్నో ఎత్తులు వేశారని, వాటి అన్నింటినీ చంద్రబాబు చిత్తు చేశారని, ఇప్పుడు బాబు అనుభవం, నీతి, నిజాయితీ ముందు నియంతలా ఉన్న జగన్ ఎంత అని కేంద్ర మాజీ మంత్రి, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆదోనిలో మాజీ కౌన్సిలర్ రామచంద్ర కుమారుడి వివాహానికి హాజరైన ఆయన అనంతరం మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబునాయుడిని అరెస్టు చేయడం దారుణమని, దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతిఒక్కరు దీనిని ఖండిస్తున్నారన్నారు. ఇప్పటికైనా జగనన్‌బుద్ధి తెచ్చుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేపట్టిన యాత్రలకు ప్రజల నుంచి వస్తున్న ప్రజాదరణను చూసి తట్టుకోలేక అరెస్టు చేయించారని, ఈ అరెస్టుతో చంద్రబాబుకు ప్రజల్లో మరింత ప్రజాదరణ పెరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ భారీ విజయం సాధించడం ఖాయమన్నారు.

2లో

## శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి..!



**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్10, ప్రబాతవార్త**
శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామివార్లను ఆదివారంనాడు బారత సుప్రీంకోర్టు న్యాయమూర్తి ప్రశాంత్ కుమార్ మిశ్రా కుటుంబ సమేతంగా మల్లన్న దర్శనార్థమై శ్రీశైలం ఆలయం వద్దకు చేరుకునా న్నరు. వారికి ఆలయ రాజగోపురం వద్ద సంప్రదా యబద్దంగా ఆలయ కార్యనిర్వహణాదికారి లవన్న, అర్చక స్వాములు సాదర స్వాగతం పలికారు. తదనంతరం వారు శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో అర్చకస్వాములు, వేదపండింతులు వేదశీర్వచనాలు వల్లించి తీర్ద ప్రసాదాలు అందించారు. తదుపరి ఆలయ ఈఓ లవన్న శేషవస్త్రులతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను అందజేసి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను భహుకరించారు. వీరి వెంట ఏపి హైకోర్టు న్యాయమూర్తి ఎ.వి.శేష సాయి, ప్రిన్సిపల్ జిల్లా ఎన్. శ్రీనివాసరావు, జిల్లా రెవిన్యూ అదికారి బి. పుల్లయ్య, తదితరులు పాల్గోన్నారు.



# అంతు చిక్కని అవినీతి..!?

**: ముడుపులు ఇచ్చేవారికి వెంటనే రిజిస్ట్రేషన్‌లు**
**: కాసులు ఇవ్వని వారికి కార్యాలయం చుట్టు తప్పని తిప్పలు**
**: రహస్యంగా జరుగుతున్న రిజిస్ట్రేషన్‌లపై ప్రత్యేక నిఘా**
**: అనుకున్న వారికి వెంటనే పనులు కానీ వారికి కన్నీటి కష్టాలు**



వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా సబ్ రిజిస్టర్ కార్యాలయాలో జరుగుతున్న అవినీతిని అరికట్టేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టానాత్మకంగా కొత్త నిబందనలను అమలు చేస్తూ అధికారులు చేస్తున్న అవినీతికి ఆస్కారం లేకుండా నూతన టెక్నాలాజి ఒరవడితో కొత్త కొత్త నిబందనలను రోజుకు ఒకటి పుటుకోని వస్తున్నాయి. అయితే అవినీతికి అలవాటు పడ్డా కొందరి అధికారుల తీరు ఏ మాత్రం మారడం లేదు. నమ్ముకున్న వారు వెళ్లితే వెంటనే రిజిస్ట్రేషన్‌లు లేకపోతే రిజిస్ట్రేషన్‌లు జరగవంటూ లేని పోని తిరకాసులు పెట్టి ప్రభుత్వానికి ఆదాయ వనరులు సమకూర్చే ప్రజాధనాన్ని లూటి చేసే విదంగా అధికారులు తీరుపై కొందరు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

*ఆత్మకూరు ప్రభాతవార్త:*



రిజిస్ట్రేషన్‌లలో జరుగుతున్న అక్రమాలపై ప్రత్యేక నిఘా అధికారులు, విజులెన్సు అధికారులు, ఏసిబి అధికారులు దాడులు చేసి జరిగిన అక్రమాలను బయట పెట్టాలని కొందరు డిమాండ్ చేస్తున్నారు. కొందరికి మాత్రమే రిజిస్ట్రేషన్‌లకు నిబందనలు వర్తిస్తున్నాయి. మరి కొందరికి ఎందుకు నిబందనలు వర్తించడం లేదంటూ పలు అనుమానలు వ్యక్తం చేస్తున్నారు. కాసులు చెల్లించే వారికి కంచంలో పంచ పరమానాలు వడ్డిస్తున్న అధికారుల తీరుపై చర్చ కొనసాగుతుంది. మూల్యం చెల్లించలేని మరి కొందరికి చుక్కలు చూపిస్తు న్నారు. రిజిస్ట్రేషన్ కార్యాల యం ముందు ప్రతి రోజు దందా చేసే వారికే అధికారుల కన్నుసైగలో రిజిస్ట్రేషన్‌లు ఎద్దెచగా కొనసాగుతున్నప్పటికి ఏదైన అవసరం ఉన్న ప్పటికి రిజిస్ట్రేషన్‌లు చేయాలని చెబితే చిన్న చిన్న తప్పులు సరిచూసుకోని రావాలంటూ కార్యాలయం చుట్టు తిప్పుకుంటు ముప్పు తిప్పలు పెడుతున్నట్లు సమాచారం. ఏది ఏమైన్నప్పటికి ఆత్మకూరు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అంతు చిక్కని అవినీతి బాగోతంపై ఏసిబి, విజులెన్సు అధికారులు




సోదాలు నిర్వహించి గత సంవత్సరం నుంచి జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్‌లపై వెలుగులోకి తేవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. స్థిర ఆస్తులను భద్రపర్చుకునే విదంగా ప్రభుత్వం రిజిస్ట్రేషన్ శాఖలను అమలులోకి తెచ్చిన్నప్పటికి భారీ స్థాయిలో అవినీతి కుంభకోణాలు జరుగుతుండడం రిజిస్ట్రేషన్ శాఖలో అని చెప్పవచ్చు. ఎంతో మంది అధికారులు నిజాయితిగా పనిచేస్తామని చెప్పిన్నప్పటికి రహస్యంగా లోగుట్టు పరమాత్మునికి తెలుసు అంటూ లోన లోటరం బయట బటారం అనే చందంగా అక్రమ రిజిస్ట్రేషన్‌లను ఎద్దెచ్చగా కొనసాగిస్తున్నారు.

**ఈ విషయంపై ఆత్మకూరు సబ్ రిజిస్టర్ అధికారి ఆదినారాయణను ప్రభాతవార్త వివరణ కోరగా... సబ్ రిజిస్టర్ కార్యాలయం పరిధిలో అవినీతి అక్రమాలు చేసే విదంగా దళారులు డాక్యుమెన్‌టేషన్ రైటరులు ప్రవర్తిస్తే వారిపై చర్యలు తీసుకోక తప్పదని అన్నారు. ఏదైన తప్పుడు రిజిస్ట్రేషన్‌లకు తెలియకుండా చూస్తే వారి లైసెన్సు రద్దు చేస్తామని హెచ్చరించారు. అవినీతి మయంలో అక్రమ రిజిస్ట్రేషన్‌లు కొనసాగుతున్న విషయంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు.**

# జగన్‌మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్ర ప్రజలు సుభిక్షం

**దేవనకొండ సెప్టెంబరు 10 ప్రభాతవార్త** సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వర్యులు గుమ్మనూరు జయరాం అన్నారు. ఆదివార ం దేవనకొండ మండలం కుంకనురులో గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సర్పంచ్ ఈరమ్మ ఆధ్వర్యంలో చేపట్టారు. ముందుగా గ్రామ సచివాలయ సిబ్బందితో మంత్రి మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అంది ంచాలన్నారు. అనంతరం గడపగడప కార్యక్రమంలో పాల్గొని ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంత్రి వర్యులు మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధి రెండు రెండుకళ్ళు లాంటివి అని పేర్కొన్నారు. అలాగే రైతుల సంక్షేమం కోసం రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి నాణ్యమైన ఎరువులు, విత్తనాలను అందించడం జరుగుతుంది అని చెప్పారు. పంచాయతీ పరిధిలోని రూ. 43 లక్షల 80వేలు రూపాయల నిధులు ద్వారా జలజీవన్ మిషన్ ద్వారా గ్రామంలో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం చేపట్టి ప్రతి ఇంటికి తాగునీరు అందించి శాశ్వత పరిష్కారం చేపడతామని హామీ ఇచ్చారు. కుంకనూరు గ్రామంలో సంక్షేమ పథకాలు ద్వారా దాదాపు రూ. 12 కోట్ల 20 లక్షలు అర్హులైన వారికి లబ్ధి చేకూరిందన్నారు. గ్రామ సచివాలయం నిధులతో మౌలిక సదుపాయాల కొరకు డ్రైనేజీ, రోడ్లు, పనులు కొరకు ప్రణాళికలు సిద్దంచేసి పనులు ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సోదరులు గుమ్మనూరు నారాయణ స్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు, జడ్పీటీసీ కిట్టు (రామకృష్ణ) వైసీపీ మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున, మండల నాయకులు దివాకర్ నాయుడు, ప్రేమనాథ్‌రెడ్డి, వెలమకూరు రామ చంద్ర, మీనిగ కృష్ణ, ఎంపీటీసీ ఉషారాణి, మల్లికార్జునరెడ్డి, పరమేష్, గోవిందురాజులు, జగదీ ష్, రంగన్న, రామప్ప, మళ్ళీ, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ ఉరుకుందు..ఈరన్నస్వామి పల్లకోత్సవం..



**- స్వామి వారికి స్వాగతం పలికేందుకు సిద్ధమైన నదీతీర గ్రామాలు..**
**- తుంగభద్ర నదిలో చక్రస్నానం.. తీరంలో ఉరుకుంద ఈరన్న స్వామి విహారం..**

2లో

**కోసిగి, సెప్టెంబరు 10, ప్రభాతవార్త**
కర్నూలు జిల్లాకు పశ్చిమ ప్రాంతమైన కౌతాళంలోని ప్రసిద్ద పుణ్యక్షేత్రం ఉరుకుంద గ్రామంలో వెలసిన శ్రీ ఈరన్న (నృసింహరూపం)స్వామి పల్లకోత్సవం సోమవారం కోసిగి మండలంలోని కందుకూరు ప్రాంతం లో అత్యంత భక్తి శ్రద్దలతో ప్రజలు నిర్వహిస్తున్నారు. శ్రావణమాసం చివరి వారమైన సోమవారం ఆనవాయితీ ప్రకారం ఉరుకుంద పుణ్య క్షేత్రములో ఉన్న స్వామి వారిని తెల్లవారు జామునే భక్తులు, అర్చకులు పల్లకిలో తీసుకుని వచ్చి పాత కందుకూరు వద్ద నున్న తుంగభద్ర నదిలో చక్రస్నానం, జలాభిషేకం చేస్తారు. ఉరుకుంద దేవాలయం నుండి దాదాపు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న నదికి స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో తీసుకొస్తారు. ఈ సందర్భంగా ఈరన్న స్వామిని పల్లకిలో తీసుకొస్తుండగా స్వామి వారు ప్రయాణం చేసే ఆయా గ్రామాల పరిదిలోని ప్రజలు స్వామి వారికి భక్తి శ్రద్దలతో స్వాగతం పలుకుతారు. పాత కందుకూరు సమీపంలో గల తుంగభద్ర నదిలో జలాభిషేకం, పూజలు, నైవేద్యం అనంతరం తిరిగి ప్రయాణంలో కందుకూరుకు రావడంతో నదీ తీర గ్రామాలన్ని పండుగను చేసుకుంటారు. దూరంగా ఉండే బంధువులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఇంటికి ఆహ్వానించి సంబరాలు చేసుకుంటారు. నదీతీర గ్రామాలైన కామన్‌దొడ్డి, కందుకూరు, అగసనూరు, సాతనూరు, చిర్తనకల్లు, తిప్పలదొడ్డి, అర్లబండ, హాల్వి, వల్లూరు, గుడికంబాల, తదితర గ్రామాలలో ఉత్సవాలు జరుపుకుని, పిండి వంటలు చేసుకుంటారు. ఇక కందుకూరులో గ్రామస్తులు జాతరను చేసుకుంటారు. ఈజాతర సందర్భంగా గ్రామంలో పరుగు పందెం, లాంగ్‌జంప్, హైజంప్, గుండ్లను ఎత్తుట, బరువులు ఎత్తుట లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి వారు జలాభిషేకం కోసం కోసిగి మండలంలోని తుంగభద్ర నదికి రావడంతో ఉరుకుంద పుణ్యక్షేత్రంలో ఉన్న ఈరన్నస్వామి దేవాలయంను మూసివేస్తారు. దీంతో భక్తులు దేవాలయం బయట పాదపీఠం వద్దే తమ ముడుపులు చెల్లించుకుంటారు. ఈ సందర్భంగా మంత్రాలయం ఎంఎల్ఎ బాలనాగి రెడ్డి తరుపున వారి బంధువులు, వైకాపా నాయకులు హాజరవుతున్నారు. శ్రావణమాసం చివరి సోమవారం కావడంతో ఈ ప్రాంతంలోనే భక్తులు తమ చివరి మొక్కులు తీర్చుకుంటారు.. వచ్చిన భక్తాధులకు కర్నూలుకు చెందిన సోమేష్ అనే భక్తుడు ప్రతి సంవత్సరం ఉచిత అన్నదానం చేపట్టడం జరుగుతోంది.. ఈ ఉత్సవాల్లో ....

# మరణ మృదంగం..!

**- ప్రైవేట్ వైద్యంలో తీవ్ర నిర్లక్ష్యం**
**- వైద్యుడి నిర్లక్ష్యంతో పసికందు మృతి**
**- విచారణ చేపట్టిన డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ**

**"ఆస్పత్రికి వెళితే క్షేమంగా ఇంటికి తిరిగొస్తారన్న గ్యారెంటీ లేదు..! వైద్యం కోసం వేల రూపాయలు ఖర్చు చేస్తున్నా.. భరో ఇచ్చేవారు లేరు. ఎమ్మిగనూరు ఓ ప్రైవేట్ వైద్యం పూర్తిస్థాయిలో వ్యాపా రంగా మారింది. డబ్బులు దండు కోవడం తప్ప.. ప్రాణాలు కాపా డటంపై ఏమాత్రం శ్రద్ద పెట్టడం లేదనే విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. ఇటీవల జరిగిన ఘటనలు వైద్యంలో నిర్లక్ష్యాన్ని కళ్లకు కడుతోంది. బాధితులు అందోళనకు దిగితే.. బేరసారాలకు దిగుతున్నారు. విచారించి చర్యలు తీసుకోవాల్సిన అధికారులు తమవంతుగా సహకరిస్తు న్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఫలితంగా .. ప్రాణాలకు విలువ లేకుండా పోతోందని ప్రజలు చర్చించుకుంటున్నారు."**



2లో

*ఎమ్మిగనూరు, ప్రభాతవార్త:*



**-షోకాజ్ నోటీసులతో సరి..?**
ప్రైవేటు ఆసుపత్రులు ప్రాణాలను బలి తీకుంటున్నా.. జిల్లా ఉన్నతాధికారులు పట్టించుకోవం లేదనే విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. ఎమ్మిగనూరు పట్టణంలో జిల్లా వైద్యాధికారులు, ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ఏర్పాటు చేసుకున్న ప్రైవేట్ ఆసుపత్రులు, ప్రైవేట్ తరహాలో ఉన్న క్లీనిక్‌లపై తనిఖీలు నిర్వహించకపోవడం తో అమాయక ప్రజల ప్రాణాలు గాల్లో కలసిపోతున్నాయి. వివాదాస్పదన ఘటన జరిగినప్పుడు ఆస్పత్రుల వద్ద గద్దల్లా వాలిపోతున్నారు. ఆ సమయంలో మీడియా మందు విచారిస్తాం.. ఎవరినీ వదలం..కఠిన చర్యలు తీసుకుంటాం అని బీరాలు పలుకుతారు. ఆ తరువాత షోకాజ్ నోటీసులకు పరిమితమౌతున్నారే తప్ప చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొద్ది రోజుల తరువాత ఎవరైనా అడిగితే షోకాజ్ నోటీసుకు సమాధానమిచ్చారు..సమగ్ర విచారణ జరుపుతాం అని అధికారులు సమాదానం చెప్పి చేతులు దులుపు కుంటున్నట్లు సమాచారం. ఇంకాస్త గట్టిగా అడిగితే.. ఎక్స్‌పర్ట్ కమిటీని వేశామని, కమిటీ నివేదికలు ఏమౌతాయో, చర్యలు ఎందుకు తీసుకోరో ఎవరికీ అర్థం కాదు.. కానీ..లోపాయికారీగా ఏవో ఒప్పందాలు జరిగే ఉంటాయని....

# మల్లన్న సన్నిదికి పోటేత్తిన భక్తజనం..!



**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్10, ప్రభాతవార్త**
అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహపుణ్య క్షేత్రంలో ఆదివారంనాడు భక్తుల రద్దితో క్యూలైన్లన్ని కిక్కిరిసిపోయాయి. భక్తులతో శ్రీగిరి క్షేత్రమంత జనసంధోహంతో నిండుకుంది. కాగా భక్తులు పెద్ద సంఖ్యాలో శ్రీశైలంకు తరలివచ్చారు. అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భఖఛ్థ శ్రద్దలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు అచరించి తలనీలాలు సమర్పిస్తూ తదుపరి శ్రీస్వామి అమ్మవార్ల దర్శనం కొరకు క్యూలైన్ల వ్దకు చేరుకుంటున్నారు. కాగా మల్లన్న దర్శనబాగ్యం కొరకు భక్తుల సంఖ్యా పెరగడంతో ఆలయంలోని క్యూలైన్లన్ని నిండిపోయాయి. ఈక్రమంలోనే దర్శనబాగ్యం కోరకు వచ్చిన భక్తులకు దేవస్థానం అదికారులు ఎటువంటి ఇబ్బందులు తలేత్తకుండా ఏర్పాట్లను చేసారు. అదే విధంగా భక్తుల ఏర్పాట్లపై దేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎస్. లవన్న అదికారుల నుండి ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుంది. కాగా భక్తుల రద్దితో పురవీదులన్ని సందడి చెస్తున్నాయి.

## శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయ.. తూర్పు,ఉత్తర ద్వారాలు ప్రారంభం

**- ప్రత్యేక ఆహ్వానితునిగా హాజరైన ప్రముఖ సినీ హిరో సుమన్**



**కోడుమూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త ః**
కోడుమూరు పట్టణంలో పున:నిర్మాణాలల్లో భాగంగా నిర్మించిన ఆలయ తూర్పు, ఉత్తర ద్వారాలను ఆదివారం శాస్త్రోక్తకంగా వేద మంత్రాలతో దేవ దేవుడు కలియుగ దేవుడు శ్రీ వెంకటేశ్వరస్వామి భక్తుడు, ప్రముఖ సినీ హిరో సుమన్ ప్రారంభించారు. ముందుగా సుమన్‌కు ఆలయ భక్త మండలి సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు గావించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సుమన ప్రసంగించారు. గత నలబై ఏళ్ల నుంచి సిని జీవితంలో అనేక చిత్రాలను అందించి ప్రేక్షల నుంచి మంచి ఆదరాభిమానాలను సంపాదించారని, ఇది కూడా ఆ దేవ దేవుడు అనుగ్రహమేనన్నారు. కోడుమూరులో నిర్మితమవుతున్న ఈ ఆలయం రాబోయే రోజుల్లో విశిష్టత ఏర్పడుతుందన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి వచ్చిన..



2లో

## చిన్నమాసూమ్ మృతి

**- పరామర్శించిన గౌరు వెంకట్‌రెడ్డి**

**మిడుతూరు, సెప్టెంబర్10, ప్రభాతవార్త ;**
మండలంలోని నాగలూటి గ్రామంలో చిన్నమాసుమ్ అనే వ్యక్తి గుండెపోటుతో మృతిచెందాడు. అయితే మాసుమ్ టీడీపీ పార్టీ అభిమాని అని మాజీ సీఎం చంద్రబాబునాయుడు అరెస్టు టీవీలో చూస్తూ ఉదయం నుంచి తన తండ్రి ఆందోళన చెందుతున్నాడని, టీవీ చూస్తూ గుండెపోటుతో తన తండ్రి మృతి చెందాడని కుమారుడు బాబు చెప్పారు. విషయం తెలుసుకున్న నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ కన్వీనర్ గౌరు వెంంటరెడ్డి, మిడుతూరు మండల టీడీపీ పార్టీ కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డిలు గ్రామానికి వెళ్లి మాసూమ్ భౌతిక కాయానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రవీంద్ర, రంగారెడ్డి, రమణారెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.





# మరణ మృదంగం..!

(తరువాయి)

భారీ మొత్తంలో చేతులు మారాయనే ఆరోపణలు వస్తున్నాయి. చాలా కేసులో వైద్యులు క్లీన్ చిట్ ఇస్తుంటారు. అంతా పద్ధతి ప్రకారమే జరిగిందని చెబుతారు. అలాంటప్పుడు మరణం ఎందుకు సంభవించింది అన్న ప్రశ్నకు సమాదానం ఉండటం లేదని..ఏదో చెప్పి చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**- వైద్యుదులపై చర్యలు ఏవీ..?**

ఎమ్మిగనూరు పట్టణంలో కొంతమంది వైద్యులు ఇష్టారాజ్యంగా ఏర్పాటు చేసుకున్న ప్రైవేట్ ఆసుప త్రుల్లో, క్లీనిక్ లలో ప్రైవేట్ వైద్యం పద్దతిగా సాగడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. శస్త్ర చికిత స్ల విషయంలో, ఔషాదాల వినియోగంలో అనేక అక్రమాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. అనుభవం, అర్హత లేని వారు చికిత్స చేస్తున్నట్లు సమాచారం. ఎమ్మిగనూరు పట్టణంలో గత రెండు రోజుల క్రితం ఓ పసికందు మృతి చెందడానికి వైద్యుడి నిర్లక్ష్యమే కారణమన్న ఆరోపణలు వచ్చాయి. కానీ నిజాలను బయట పెట్టేదెవరు..? తీవ్ర రక్త స్రావంతో పేగులు బయటకు వచ్చి మరణించడానికి వైద్యుడి నిర్లక్ష్యమే కారణమని స్పష్టంగా అర్థమౌతోందని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నారు. అయినా ఆస్పత్రిపై చర్యలు ఏవీ..? అధికారులపై అనుమానాలు ఎన్నెన్నో..?బాధితులు ఆ సమయంలో ఆందోళనకు దిగడంతో బాధితులకు లక్షల రూపాయలు ఒప్పందం కుదుర్చినట్లు సమాచారం. ఇలాగైతే వైద్యం ఎలా బాగుపడుతుంది..? అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

**- పూర్తి నివేదికను జిల్లా అధికారులకు పంపుతాం..జి.సత్యవతి డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ**

ఎమ్మిగనూరులో వైద్యుని నిర్లక్ష్యంతో శిశువు మృతిపై అధికారులు స్పందించారు. శుక్రవారం డిప్యూటీ డిఎంఆండ్‌హెచ్‌ఓ సత్యవతి పట్టణంలోని సూర్యతేజ హస్పిటల్ లో రిటైర్డ్ సూపరెంటెండెంట్ డాక్టర్ బాలయ్య, బాబా మెడికల్ దుకాణ యాజమాని జబిబుల్లాను విచారించారు. శిశువుకు చికిత్స చేసిన డాక్టర్ రాఘవేంద్ర వివరాలపై ఆరా తీశారు. విచారణలో డాక్టర్ రాఘవేంద్రను తొలగించినట్లు విచారణలో డాక్టర్ బాలయ్య తెలిపారు. శిశువు మృతి పై తనకెలాంటి సంబంధం లేదని డాక్టర్ బాలయ్య, మెడికల్ దుకాణ యాజమానులు తెలిపారు. డాక్టర్ రాఘవేంద్ర ఎంబిబియస్ పట్టాను అధికారులకు అందచేశారు. సెల్‌ఫోన్ ద్వారా శిశువు బంధువులను విచారించగా వారు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని అధికారులు తెలిపారు. డాక్టర్ రాఘవేంద్ర అందుబాటులో లేదని, ఫోన్ స్విచ్ ఆఫ్ లో ఉందని అధికారులు తెలిపారు. పూర్తి నివేదికను జిల్లా వైద్యాధికారికి సమర్పిస్తామని డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ తెలిపారు.

# శ్రీ రాఘవేంద్రస్వామిని దర్శించుకున్న పలువురు జడ్జిలు



**మంత్రాలయం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:**

ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామిని పలువురు కర్ణాటక హైకోర్టు జడ్జిలు ఆదివారం వేర్వేరు సమయాల్లో దర్శించుకున్నారు. వీరిలో జడ్జి హేమలేఖ, జడ్జి వెంకటేష్ నాయక్, జడ్జి రాజేష్‌రాయ్‌లు స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయబద్దంగా స్వాగతం పలికారు. శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు. వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో, ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు. వీరివెంట శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, ఎస్ఐ వేణుగోపాల్‌రాజు, తదితరులు ఉన్నారు.

# శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయ.. తూర్పు,ఉత్తర ద్వారాలు ప్రారంభం

**(తరువాయి)** పలువురు వక్తలు కూడా ఇక్కడ నిర్మి స్తున్న ఆలయ నిర్మాణాలపై ప్రశంసలు అందించారు. ఈ కార్యక్రమానికి కర్నూలు సహకార బ్యాంకు చైర్మన్ విజయ మనోహరి, మాజీ శాసన సభ్యుడు ఎస్వీ మోహన్‌రెడ్డి, మాజీ కే ంద్ర మంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, సినియర్ రాజ కీయ నేత కోట్ల హరిచక్రపాణిరెడ్డి, కోడు మూరు జడ్పీటీసీ సభ్యుడు బరుసు రాఘునాథ్‌రెడ్డి, ఆలయ కమిటి చైర్మన్ ఎద్దుల మహేశ్వరరెడ్డి, శ్యామారావు, సూర్యారెడ్డి, సత్యారెడ్డి, వేణు, తిమ్మారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఇక్కడకు వచ్చిన భక్తులకు ఆలయ కమిటి వారు అన్నదానం చేశారు.

# పగిడ్యాల గ్రామపంచాయతీలో ట్యాంకర్లద్వారా నీటినిసరఫరా - ఎంపిడిఓ



**పగిడ్యాల, సెప్టంబరు 10, ప్రభాతవార్త**

పగిడ్యాల గ్రామపంచాయతీలోని ఆంజనేయనగర్, బీరవోలు, పగిడ్యాలలో నీటినుంచి అతిసరా వచ్చిందనీ నీటిసరఫరాను నిలిపివేసి, పైపులైన్ లీకేజీలు వుంటేవాటిని మరమ్మతులుచేపట్టడడంతోపాటు వాటర్‌ట్యాంక్‌లను శుభ్రంచేయించి క్లోరినేషన్ చేయించాలనీ జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. దీంతో నీటిసరఫరాను నిలిపివేసి ట్యాంకర్ల ద్వారా నీటినిసరఫరాచేసేందుకు మండల అభివృద్ధి అధికారి బివి.రమణ, సర్పంచ్‌పెరుమాల శేషన్న, పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి శ్రీకారం చుట్టారు. దీంతో గత మూడు రోజుల నుండి ప్రజలు అవసరాలకోసం నీటిని వాడుకునేందుకుట్యాంకర్లద్వారానీటిని సరఫరాచేస్తున్నారు. త్రాగేందుకుమాత్రం మినరల్‌వాటర్‌ను వీదులకు అందజేస్తున్నారు. దీంతో ఆంజనేయనగర్, బీరవోలు, పగిడ్యాల గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరాచేస్తుండటంతో ట్యాంకర్లవద్ద ప్రజలు గుమిగూడి వుండకుండా ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి దగ్గర వుండి బిందెలను లైన్లలో పెట్టించినీటిని సరఫరాచేస్తున్నారు. అయినప్పటికీ ఇంకా ట్యాంకర్లద్వారా నీటిని సరఫరాచేయాలనీ ఆంజనేయనగర్, బీరవోలు, పగిడ్యాల గ్రామాలకు చెందిన ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# శ్రీ ఉరుకుందు..ఈరన్నస్వామి పల్లకోత్సవం..

(తరువాయి)

ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ ఎరిసావలి నేతృత్వంలో ఎస్ఐ సతీష్‌కుమార్ పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**ఉత్సవాలకు టిటిడి బోర్డు సభ్యులు సీతారామిరెడ్డికి ప్రత్యేక ఆహ్వానం:**

ఉరుకుంద ఈరన్న స్వామి ముగింపు ఉత్సవాలు కోసిగి మండలంలోని కందుకూరు గ్రామంలో జరుగుతున్న సందర్భంగా తిరుమల తిరుపతి దేవాస్థానం బోర్డు సభ్యులు వై.సీతారామిరెడ్డికి ప్రత్యేక ఆహ్వానం అందింది.. ఈ సందర్భంగా కోసిగి జెడ్పిటిసి పాటిల్ పవిత్ర, మండల నాయకులు బెట్టన్నగౌడ్, ఉత్సవాల నిర్వహకులు టిటిడి బోర్డు సభ్యులను కలసి ప్రత్యేకంగా ఆహ్వానించారు..తమ గ్రామంలో నిర్వహిస్తున్న ఉరుకుంద ఈరన్నస్వామి ఉత్సవాల్లో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలెనని వారు కోరారు..

# వర్షాకాలంలోనూ తాగునీటి ఇబ్బందులు

**- మాధవరంలో తీవ్ర తాగునీటి ఎద్దడి**

**- పలుమార్లు అధికారుల వద్దకు చేరిన సమస్య**

**- పట్టించుకోని అధికారులు**



**మంత్రాలయం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామంలో వరా ్షకాలంలోనూ తాగునీటి ఎద్దడి తీరడం లేదు. సామాన్యంగా వేసవికాలంలో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య ఏర్పడుతుంటుంది. అయితే మాధవరంలో మాత్రం వరా ్షకాంలోనూ తాగునీటి సమస్య తప్పడం లేదు.

ముఖ్యంగా గ్రామంలోని ఎస్‌సి కాలనీలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నట్లు కాలనీ వాసులు పేర్కొంటున్నారు. ఎస్‌సి కాలనీలోని చర్చివద్ద ఉన్న ఇండ్లకు గతవారం రోజులుగా తాగునీరు రావడం లేదంటూ కాలనీ వాసులు వాపోతున్నారు. వారం రోజుల నుండి ఈ తాగునీటి సమస్యను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా అధికారులు స్పందించడం లేదంటూ ప్రజలు తెలిపారు. తీరా ఆదివారం కాలనీలోకి ఒక నీటి ట్యాంకర్‌ను అధికారులు ప ంపినట్లు చెప్పారు. ఈ ఒక్క ట్యాంకర్ నీటిని పట్టుకోవడానికి కాలనీ వాసులు ఒకరిపై ఒకరు పడ్డారు. గ్రామంలోని అన్ని కాలనీలలో తాగునీటి సమస్య తక్కువగా ఉన్నా ఈ ఎస్‌సి కాలనీలో మాత్రం సమస్య తీవ్రంగా ఉన్నట్లు కాలనీ వాసులు పేర్కొంటున్నారు. మాకు ఈ ట్యాంకర్ ద్వారా తాగునీటి సరఫరా కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని కాలనీ వాసులు కోరుతున్నారు. తాగునీటి సమస్య తీర్చాలంటే గ్రామ సర్పంచ్ వద్ద నిధులు లేవని చేతులు ఎత్తేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సర్పంచ్‌లకు ప్రత్యేక నిధులు కేటాయించి గ్రామాల్లో తాగునీటి సమస్య తీర్చాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# నేడు ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆలయాల పునర్నిర్మాణానికి భూమిపూజ

**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్10, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయం వద్ద వెలసిన శ్రీ బాలబ్రహ్మేశ్వర, శ్రీ వీరభద్రస్వామి ఆలయాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఈ మేరకు సీజీఎఫ్ నిధులతో ఆలయాలను పునర్నిర్మాణం గావించుటకు దేవాదాయ, ధర్మాదాయశాఖ సర్వశ్రేయోనిధి నుంచి రూ.40లక్షలు విడుదల చేస్తు ఉత్తర్వులు మంజూరు అయ్యాయని ఆలయ ఈవో వీఎల్‌ఎన్ రామానుజన్ ఆదివారం తెలియజేశారు. ఇందులో భాగంగానే ఆలయ ఈవో రామానుజన్ మాట్లాడుతూ ఈ ఆలయాలను పునర్నిర్మాణం గావించేందుకు సోమవారం శంకుస్థాపన కార్యక్రమాన్ని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి చేతుల మీదుగా నిర్వహించునున్నట్లు ఆయన తెలిపారు.

# చంద్రబాబును విడుదల చేయాలని టిడిపి నాయకులు రిలే నిరాహాదీక్షలు



**నందికొట్కూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి వెంటనే విడుదల చేయాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం స్తానిక పటేల్ సెంటర్‌లో టిడిపి ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గిత్త జయసూర్య, ఐటిడిపి ముర్తుజావలి, పార్టీ మండల కన్వీనర్లు కడియం వేంకటేశ్వర్లు, ఓబుల్‌రెడ్డి, కాతా రమేష్‌రెడ్డి, నారపురెడ్డి, మైనార్టీ సెల్ నాయకులు షకీల్ అహ్మద్ రిలే నిరాహార దీక్షలను చేపట్టారు. ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతు రాష్ట్రంలో జగన్‌రెడ్డి పాలనలో ప్రజలు విసిగిపోయి చంద్రబాబును కోరుతున్నారని టిడిపి పార్టీని ఆదరించేందుకు ప్రజలు సిద్దమయ్యారని దీనిని జీర్ణించుకోలేని సి.యం.జగన్‌మోహాన్‌రెడ్డి అక్రమ కేసులు పెడుతు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన బెదిరింపులకు ఎవరు భయపడరని రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమని వారు తెలిపారు. సైకో పోవాలి సైకిల్ రావాలి అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పల్లె రఘునాథ్‌రెడ్డి, తెలుగు యువత జిల్లా ఉపాధ్యాక్షులు మద్దిలేటి, న్యాయవాది జాకీర్‌హుస్సేన్, టిడిపి అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి, రవిచౌదరి, నిమ్మకాయల రాజు, రంగారెడ్డి, శివారెడ్డి, ఐటిడిపి పాలమర్రి నాగరాజు, ప్రభుకుమార్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయానికి కుర్చీలు విరాళం

**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్10, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని టంగుటూరు గ్రామంలో వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ అన్నదానసత్రానికి బేతంచెర్ల మండలం ఆర్ కొత్తపల్లె గ్రామానికి చెందిన ఓ.తిరుమలేష్, మాధవి దంపతులు వారి సంతానం వెంకట మధుమల్, శ్రీవర్షిణిలు శ్రీ పెద్దమ్మ తల్లి మీద భక్తితో అన్నదాన సత్రానికి 40 కుర్చీలను ఆదివారం ఆలయ కమిటీ సభ్యులు రామగంగిరెడ్డికి విరాళంగా అందించారు. ఈ మేరకు ఆలయ కమిటీ సభ్యుడు రామగంగిరెడ్డి మాట్లాడుతూ శ్రీ పెద్దమ్మ తల్లి మీద భక్తితో అన్నదానసత్రానికి తమ వంతు సహాయంగా కుర్చీలను అందజేసినందుకు దాత కుటుంబ సభ్యులకు ఆలయం తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పెద్దమ్మ తల్లి ఆశీస్సులు వారి కుటుంబం పై ఎల్లవేళలా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం దాత కుటుంబ సభ్యులచే శ్రీ పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేసి తీర్థప్రసాదాలను అందించారు.



# పాఠశాలల పరిరక్షణ కొరకు ఉద్యమించాలి




**మంత్రాలయం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:**

ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యారంగ వ్యతిరేక విధానాల వలన ప్రభుత్వ పాఠశాలల మనుగడ ప్రశ్నార్థకంగా మారబోతోందని దీనిని ఎదుర్కొనేందుకు ఉపాధ్యాయులు ఉద్యమించాలని ఏపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మంజుల, భానుమూర్తిలు అన్నారు. ఆదివారం మంత్రాలయంలో జరుగుతున్న రాష్ట్ర అధ్యయన తరగతుల్లో వారు మాట్లాడుతూ జీఓ నం.117 ద్వారా రాష్ట్రంలోని అనేక పాఠశాలల్లో 3,4,5 తరగతులను హైస్కూల్‌లో విలీనం చేయడం వలన వేలాది ఉపాధ్యాయ పోస్టులు మిగిలిపోయినట్లు చెప్పారు. దీంతో విద్యారంగంలో నాణ్యత లోపించిందన్నారు. మూడు నెలలు గడిచినా నేటివరకు ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించలేని స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. ఉపాధ్యాయుల ప్రతిష్ట దిగజార్చేవిధంగా ప్రిని స్పల్ సెక్రటరీ వీడియోలతో ప్రచారం చేయడం ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.అశోక్ కుమార్, ఏ.శ్యాంసుందర్‌రెడ్డి, టి.త్రినాథ, కె.నాగసోమేశ్వరమ్మ, కార్యదర్శులు డి.సరస్వతి, ఎస్.చాంద్‌భాష, బి.రఘుబాబు, ఎన్.రవికుమార్, పత్రికా సంపాదకులు షేక్ జిలాని, పాండురంగ వరప్రసాద్, ఎం.రంగన్న, బి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యన్నదాన వితరణ పథకంకు ఇరువురు దాతలు విరాళం



**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్10, ప్రభాతవార్త :** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణకు కర్నూలు వాస్తవ్యులు కె.వి.రేవతి కుటుంబ సభ్యులు రూ.1,01,116/-ల విరాళమును దాతలు దేవస్థానం విరాళాల కేంద్రం పర్యవేక్షకులు హిమబిందుకు అందజేసారు. ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని అనంతరం విరాళం అందజేసారు. తదుపరి ఇరువురి దాతలను శ్రీస్వామివార్ల శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను దాతలకు అందజేసారు.

# మరలా రాబోయేది వైకాపా స్వర్ణయుగమే...



**కౌతాళం, సెప్టెంబర్10, ప్రభాతవార్త ;** వచ్చే ఎన్నికల్లో మరోసారి అధికారంలోకి వచ్చేది వైకాపా పార్టీనేనని, వైకాపా స్వర్ణయుగమేనని కర్నూలు, నంద్యాల ఉమ్మడి జిల్లాల మహిళా విభాగం రీజినల్ కో-ఆర్డినేర్ గాజుల శ్వేతారెడ్డి అన్నారు. శనివారం కౌతాళం మండలంలోని ఉరుకుంద గ్రామంలో వెలిసిన ఈరన్నస్వామివారిని ఆమె తన భర్త ప్రముఖ పారిశ్రామికవేత్త కవినాథ్‌రెడ్డితో కలిసి దర్శించుకన్నారు. ఈ సందర్భంగా గాజుల శ్వేతారెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మహిళల పాలిట దేవుడన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత నవరత్నాల పథకాలు అధిక శాతం మహిళల బ్యాంకు ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందన్నారు. ఏ ప్రభుత్వం చేయనివిధంగా నేడు వైకాపా ప్రభుత్వం చేస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అతి తక్కువ కాలంలోనే అమలుపరిచిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు భరోసా వచ్చిందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపా 175 స్థానాలు సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలేష్‌గౌడ్, గొట్టయ్య పాల్గొన్నారు.

# ప్రపంచంలో అత్యంత ఆదరణ కలిగిన క్రీడ ఫుట్‌బాల్

**- క్రీడల పట్ల విద్యార్థులకు పెరుగుతున్న ఆసక్తి**



నంద్యాల టెక్కె, సెప్టెంబరు 10, ప్రభాతవార్త: ప్రపంచంలో అత్యంత ఆదరణ కలిగిన క్రీడ ఫుట్‌బాల్ అని ప్రాథమిక దశలోనే నైపుణ్యం గల క్రీడాకారులను ఎంపిక చేస్తే భవిష్యత్తులో మన దేశంలో ఫుట్‌బాల్ క్రీడ అభివృద్ధి చెందుతుందని ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులు డా.జి.రవికృష్ణ, సంఘం అధ్యక్షులు వినయ్‌సాగర్‌లు పేర్కొన్నారు. నంద్యాలలో ఆదివారం జిల్లా ఫుట్‌బాల్ సంఘం ఆధ్వర్యంలో ఎస్పీజీ మైదానంలో 16సంవత్సరాలలోపు బాలబాలికల జట్ల ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఒకప్పుడు జిల్లాలో ఫుట్‌బాల్ క్రీడకు ఎంతో ఆదరణ ఎంతో ఉండేదని తిరిగి ఈ ఆదరణ క్రీడకు రావడానికి ఫుట్‌బాల్ సంఘం కృషి చేయాలని కోరారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో పాల్గొని ఉత్తమ క్రీడాకారులుగా గెలుపొందాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నంద్యాల జిల్లాతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 120మంది ఫుట్‌బాల్ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మొదటగా ఎస్పీజీ పాఠశాల, నెరవాడ కేశవరెడ్డి పాఠశాల మధ్య పోటీలు ప్రారంభమయ్యాయి. రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్న 16సంవత్సరాల లోపు బాలబాలికలకు ఈపోటీలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో దివాకర్, మోహన్‌రెడ్డి, అనిల్‌బాబు, జగదీష్, రాజు, రాజా చక్రవర్తితోపాటు పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంతో వైసీపీకి బుద్ధి చెబుతాం



**నంద్యాల, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** జనసేన నాయకుడు పవన్‌కళ్యాణ్‌కు రాష్ట్రవ్యాప్తంగా పెరుగు తున్న ఆదరణ చూసి వైసీపీ నాయకులు ఓర్చులేకపోతున్నారని నంద్యాల జిల్లా జనసేన నాయకులు సుందర్, చందులు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ప్రజాస్వామ్యయుతంగా బుద్ధి చెబుతామన్నారు. జనసేన అధినేతను, నాయకులను, జనసైనికులను, వీరమహిళలను ఈప్రభుత్వం ఇబ్బంది పెడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. చంద్రబాబును పరామర్శించడానికి వెలుతున్న జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్‌ను అడ్డుకోవడం విచిత్రంగా ఉందన్నారు. నాలుగో విడత వారాహి యాత్ర ముఖ్యనేతలతో చర్చించి మంగళగిరి పార్టీ కార్యాలయంలో నిర్ణయాన్ని ప్రకటిస్తామని వారు తెలిపారు. సమావేశంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.

# మండలంలో కరువు సహాయక చర్యలు చేపట్టాలి

**- రైతుసంఘం నాయకుల డిమాండ్**

**కౌతాళం, సెప్టెంబర్10, ప్రభాతవార్త ;** కౌతాళం మండలంలో మే నెల చివరిలో కురిసిన వర్షాలకు పత్తి, మిరప విత్తనాలు సాగుచేశారని, కానీ ఆ తర్వాత వర్షాలు లేకపోవడంతో రైతులు సాగుచేసిన పంటలన్నీ ఎండిపోయాయయని, మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి కరువు సహాయక చర్యలు చేపట్టాలని రైతుసంఘం నాయకులు, జిల్లా ఉపాధ్యక్షులు కె.మల్లయ్య డిమాండ్ చేశారు. ఈ మేరఉకక ఆదివారం వారు ఎండిన పంటలను పరిశీలించారు. ఒక రైతు పది ఎకరాలు కౌలుకు తీసుకొని పత్తి పంట వేసి ఇప్పటికీ మూడున్నర నెలలు అయ్యిందని, వర్షాలు లేకపోవడంతో పంట పూర్తిగా ఎండిపోయిందన్నారు. ఎకరాకు కౌలు రూ.10 వేలు చొప్పున రూ.లక్ష కౌలు చెల్లించి పంటలను సాగుచేయగా ఆర్థికంగా నష్టపోవడం జరిగిందన్నారు. పత్తి పది ఎకరాలకు కలిపి 40-50 క్వింటాళ్లు కూడా రాదన్నారు. రైతు పూర్తిగా అప్పలపాలయ్యాడని, ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులకు పరిహారం అందించాలన్నారు. లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈయన వెంట మండల కార్యదర్శి మేలిగిరి ఈరన్న, నాయకులు ఉలిగయ్య, యల్లప్ప ఉన్నారు.



# రాజారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి చంద్రబాబును ఏమీ చేయలేకపోయారు

**(తరువాయి)** ముఖ్యంగా 2021లో కేసు నమోదు చేస్తే అసలు ఎఫ్‌ఐఆర్‌లో చంద్రబాబునాయుడి పేరు లేకపోయినా కూడా అరెస్టు చేశరని, ఇంతకాలం ఏమి చేశారని ప్రశ్నించారు. అధికారులు కూడా నీతి నిజాయితీ తెలుసుకొని పని చేయాలని సూచించారు. అలాగే ఈ కేసులో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చంనాయుడు, మాజీ మంత్రి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్‌బాబు ఉన్నారని ప్రకటన చేయడం విచారకరమన్నారు. యావత్ రాష్ట్రం దేశం అంతా కూడ్వారరజలు చంద్రబాబుపై సానుభూతి పెంచుకున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీని చిత్తుగా ఓడించి జగన్‌ను ఇంటికి సాగనంపేందుకు ప్రజలు సిద్ధమయ్యారన్నారు. ఈ సమావేశంలో పెద్ద మసీదు కమిటీ చైర్మన్ సాదీరావూఫ్, మాజీ కౌన్సిలర్ రామచంద్ర, నాయకులు సోమశేఖర్‌రెడ్డి, షేక్షావలి, గోపాల్‌రెడ్డి, కన్నె జగదీష్, ఎండి బసవరాజుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పేపర్ షాకీర్‌బాష ఇక లేరు

**నందికొట్కూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:**

పట్టణంలో అందరి నోట పేపర్ షాకీర్ (వార్తపేపర్‌బాయ్)గా పిలవబడే షాకీర్ శనివారం రాత్రి అకస్మికంగా మృతి చెందారు. పట్టణానికి వచ్చే పలు తెలుగు దినపత్రికలను గత కొన్ని సంవత్సరాలుగా పంపిణి చేస్తు అందరికి పరిచయం ఏర్పడింది. అలాగే ఎస్.ఎఫ్.ఐ. నాయకుడుగా పని చేశారు. షాకీర్ మృతి చెందిన విషయం తెలియగానే జర్నలిస్టులు, సి.పి.యం. నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు మృత దేహాన్ని సందర్శించి ఘనంగా నివాళీలు అర్పించారు.



# గిరిజనుడిని చితకబాదిన ఫారెస్ట్ అధికారులు

**- మద్యం తాపించి తీవ్రంగా కొట్టారని కుటుంబ సభ్యుల ఆవేదన**



**చాగలమర్రి,సెప్టెంబర్10,ప్రభాతవార్త:** చాగలమర్రి మండలంలోని ఓజీతాండ గ్రామానికి చెందిన చెందిన మూడే గోలు నాయక్‌ను ఫారెస్ట్ అధికారులు చితకబాదడంతో ఆదివారం కేరళ ఆసుపత్రికి తరలించారు.దీంతో ఈ అవమానాన్ని భరించలేక బాధితుడి భార్య అరుణిబాయి క్రిమిసంహారక మందు సేవించి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది.ఇది గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటినా చాగలమర్రిలోని కేరళ ఆసుపత్రికి తరలించారు.కుటుంబ సభ్యులు చెప్పిన వివరాల మేరకు గ్రామానికి చెందిన గోలునాయక్ అడవిలో కట్టలు ఏరుకుని జీవనం సాగించేవాడు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం అడవిలోకి కట్టెల కోసం వెళ్లగా ఫారెస్ట్ అధికారులు పట్టుకుని తీవ్రంగా కొట్టినట్లు బాధితుడి చెల్లెలు వెంకట లక్ష్మిబాయి విలేకరులకు తెలిపారు.అడవిలోకి వెళ్లి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేస్తున్నడంటూ బాధితుడి చెల్లెలు వెంకటలక్ష్మిబాయి తెలిపారు.నిద్ర మాత్రలతోపాటు మద్యాన్ని కూడా తాగించి కొట్టారని వారు ఆరోపించారు.బాధితుడికి ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారని వీరికి ఏదైనా అయితే బాధ్యులు ఎవరని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కాగా పురుగుల మందు సేవించిన అరుణిబాయి పరిస్థితి విషమంగా ఉంది.అలాగే భర్త గోలు నాయక్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.ఈ మేరకు కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ విషయం పై ఫారెస్ట్ అధికారి పెద్దన్నను వివరణ కోరగా గోలు నాయక్‌ను తాము కొట్టలేదని కేవలం విచారించి పంపామని వివరించారు.



## పిహెచ్‌సిలో వైద్యాధికారులు 24గంటలు అందుబాటులో వుండాలి

**- అతిసారా పూర్తిగా అదుపులోకి వచ్చేవరకు క్యాంప్‌లు నిర్వహించాలి**
**- నంద్యాల జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ ఆదేశాలు**



**పగిడ్యాల, సెప్టంబరు 10,ప్రభాతవార్త :** పగిడ్యాల ప్రాథమిక అరోగ్యకేంద్రంలో వైద్యాధికారులు, సిబ్బంది 24గంటలు ప్రజలకు అందుబాటులో వుండాలనీ నంద్యాల జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ వైద్యాధికారులకు, సిబ్బందికి అదేశాలు జారీ చేశారు. అదివారం అతిసార నివారణలో భాగంగా పగిడ్యాల అంజనేమస్వామి ఆలయం అవరణంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్‌ను జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ పరిశీలించారు. ఆంజనేయనగర్ , బీరవోలు, పగిడ్యాల బస్టాండు, అంబేడ్కర్‌నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపులను అతిసార పూర్తిగా తగ్గేవరకు కొనసాగించాలనీ, క్యాంపులను పర్యవేక్షించాలనీ ప్రాథమిక అరోగ్యకేంద్రంవైద్యాధికారి డాక్టర్ మోహన్‌కు అదేశించారు. అరోగ్యకార్యకర్తలు, అశాకార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రజల ఆరోగ్యాలను తెలుసుకుని అనారోగ్యం లక్షణాలు వున్నట్లైతే మందులు అందజేయడంతోపాటు ఎప్పటికప్పుడు ప్రాథమిక అరోగ్యకేంద్రానికి సమాచారం అందించాలనీ, అతిసారపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కాచ్చిసల్లార్చినసీటిని తాగాలనీ, పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలనీ, ప్రజలకు తెలియజేయవలసిన బాధ్యత ఆరోగ్యకార్యక్తలు, అశావకార్యకర్తలపై ఎంతైనావుందనీ, వైద్యాధికారులు కూడాను అప్రమత్తంగా వుండటంతోపాటు ముందుజాగ్రత్తగా అతిసారను నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అతిసారా తగ్గుముఖం పట్టిందా అనీ ప్రశ్నించగా శనివారం రాత్రి 12గంటల నుండి అదివార సాయంత్రం వరకు 10కేసులు నమోదు కాగా 7మంది డిచార్జ్ అయ్యారనీ ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ మోహన్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక అరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ మోహన్,అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టర్ కాంతారావునాయక్,డాక్టర్ యశశ్వినీ, డాక్టర్ అనిల్‌కుమార్, సిహెచ్ఓ రామగుర్రప్ప, పిహెచ్ఎన్, భాగ్యలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పీలు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్ట్ పైశాచికమే



**చాగలమర్రి,సెప్టెంబర్10,ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్ట్‌చేసి వైసీపీ ప్రభుత్వం,ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి శునకానందం పొందుతున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ముస్లిం మైనార్టీసెల్ ఉపాధ్యక్షులు ఎం.ఎస్.అన స్ర్ బాషా పేర్కొన్నారు.ఆదివారం స్థానిక అడ్డవాగు సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా అన్సర్ బాషా,మండల కన్వీనర్ నరసింహారెడ్డిల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 40ఏళ్ల రాజకీయ అనుభవం కలిగిన చంద్రబాబు నాయుడు ఏ మచ్చ లేకుండా పాలన సాగించారని అలాంటి చంద్రబాబు నాయుడి పై ఎలాగైనా అవినీతి మరక అంటించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చూస్తున్నరన్నారు.రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఇటువంటి సైకో ముఖ్యమంత్రిని సాగనంపేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్న చంద్రబాబుకు ప్రజలు పెద్దఎత్తున బ్రహ్మారథం పడుతుంటే అది చూసి ఓర్వలేకనే ఈ ఘాతుకానికి ఒడిగట్టారన్నారు.ఎప్పటికైనా చంద్రబాబు నాయుడు మచ్చలేకుండా బయటకు వస్తారని వారు ధీమా వ్యక్తం చేశారు.మాజీ మంత్రి భూమా అఖిలప్రియ చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు మద్దతుగా తాము కూడా పలు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నమన్నారు.దీక్ష శిబిరంలో కూర్చున్న టీడీపీ నాయకులకు గ్రామ టీడీపీ నాయకులు పూల మాలలువేసి సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొలిమి ఉసేన్‌వలి,కొలిమి షరీఫ్,కొలిమి మాబాషా,గుత్తి నరసింహులు, అలంసాగారి మౌలాలి,అనిఫ్, నారాయణరెడ్డి, రాజేష్, నాగూర్, షబూల్‌మొహిద్దీన్,ఓబులేస్,అక్బర్ బాషా,బషీర్,షరీఫ్,నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఎస్టీయు కార్యాలయం ప్రారంభం



**చాగలమర్రి,సెప్టెంబర్10,ప్రభాతవార్త:** స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నూతనంగా నిర్మించిన ఉపాధ్యాయ సంఘం ఎస్టీయు కార్యాలయాన్ని రాష్ట్ర వైసీసీ మైనార్టీసెల్ ప్రధాన కార్యదర్శి షేక్‌బాబులాల్,ఎంపిపి వీరభద్రుడు,చాగలమర్రి గ్రామ ఉపసర్పంచ్ మహమ్మద్ సోహేల్‌లు ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్టీయు సంఘం నాయకులు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేస్తున్నరన్నారు.వారికి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే తమ వంతు కృషిచేస్తామని వారు తెలిపారు.

## చట్టానికి ఎవరు అతీతులు కారని చంద్రబాబునాయుడు అరెస్టు చెప్తుంది-బొమ్మనరవిరెడ్డి



**- తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు**

**వెల్దుర్తి,సెప్టెంబర్10,ప్రభాతవార్త :** చట్టానికి ఎవరు అతీతులు కారని మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అరెస్టు చెప్తుందని మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి తెలిపారు.మండల కేంద్రమైన వెల్దుర్తిలోని పాతబస్టాండ్‌లో ఉన్న రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి రవిరెడ్డి జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,వైకాపా నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రవిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రానికి చంద్రబాబునాయుడు అరెస్టుతో దీపావళి ముందే వచ్చిందన్నారు.గత ప్రభుత్వంలో చేసిన అవినీతిపై నేడు చంద్రబాబు అరెస్టు అయి జైలుకు పోవడం జరిగిందన్నారు.తమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు చేపట్టడం లేదని అవినీతి జరిగింది కాబట్టే కోర్టులు జైలుకు పంపుతున్నాయన్నారు.తప్పు చేసిన వారెవరైనా సరే వారికి శిక్ష తప్పదన్నారు.అనంతరం వైకాపా శ్రేణులు బాణసంచా కాల్చారు.ఈ కార్యక్రమంలో జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,వైకాపా నాయకులు వెంకటనాయుడు, జి.యస్.ఆరిఫ్,శివారెడ్డి, నాగిరెడ్డి,పెద్దన్న, దేవరాజు, రాజు,డేవిడ్,స్వాములు,హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘనసన్మానం




**చాగలమర్రి,సెప్టెంబర్10,ప్రభాతవార్త:** స్థానికంగా ఉపాధ్యాయులుగా పనిచేసూ_ త్త పదోన్నతి పొంది వివిధ ప్రదేశాలకు బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఆదివారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో హెచ్ఎం కోటయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్మానసభలో పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు శ్రీనివాసులు,సంజీవరెడ్డి,అబ్దుల్‌ఖాదర్,ఉస్మాన్,విజయరాజు,నాగభూషణం,విశ్వనాథరెడ్డి,ప్రభావతి,మారు తిదేవి,హరిబాబు,అసనుల్లాఖాన్‌లను ఎస్టీయు సభ్యులు సన్మానించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్రమైనార్టీసెల్ ప్రధాన కార్యదర్శి షేక్‌బాబులాల్,ఎంపిపి వీరభద్రుడు,ఎంఈవోలు అనురాధ, న్యాంతు ల్లాలు ముఖ్య అతిథులుగా హాజరై బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు డైరెక్టర్ జావీద్,సింగిల్‌విండో డైరెక్టర్ శ్రీనివాసులు,ఎంపిటిసి ఫయాజ్,వైసీపీ నాయకులు బురానుద్దీన్,షరీఫ్,షబ్బీర్,ఖాదర్ బాషా,ఎస్టీయు నాయకులు సంజీవరెడ్డి,ఎస్టీయు రాష్ట్ర నాయకులు శివశంకర్,ప్రసాద్,ఉపాధ్యాయులు సుధాకర్ గుప్తా, వెంకటసుబ్బారెడ్డి, నారాయణరెడ్డి, శేషాద్రి, రాజశేఖర్‌రెడ్డి,నాగే ంద్రకుమార్,మహబూబ్ బాషా, శాస్త్రి, శ్రీనివాసులు,లక్ష్మయ్య, నరసింహులు, రమాదేవి,లలితకుమారి,సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 17న టైలర్స్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



**గోనెగండ్ల సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** ఈనెల 17వ తేదిన ఒంగోలులో నిర్వహిస్తున్న 26 జిల్లాల టైలర్స్ అసోసియేషన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని టైలర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి నజీర్ అహ్మద్,గోనెగండ్ల మండల టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నరసింహ గౌడ్ పిలుపునిచ్చారు.మండల కేంద్రమైన గోనెగండ్లలోని స్థానిక నరసింహగౌడ్ టైలర్స్ షాపు దగ్గర టైలర్స్ అసోసియేషన్ మహాసభల కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒంగోలులో ఈనెల 17వ తేదిన 26 జిల్లాల టైలర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో మహసభలు నిర్వహిస్తున న్నట్లు వారు తెలిపారు.కావున మండల వ్యాప్తంగా ఉన్న టైలర్లు అందరు కలిసి ఈ మహసభలను హజరై విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో మండల టైలర్స్ అసోసియేషన్ కార్యదర్శి ఖాసీంపటేల్,మజీద్,అల్లాభకాష్,మజీద్,వలి,గిరి తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల హాక్కుల కోసం నిరంతరం పోరాటం

**- ఎమార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుజ్జి**



**ఆత్మకూరు సెప్టెంబర్10,ప్రభాతవార్త:** మారుమూల గ్రామంలో నివాసం ఉంటూ ఒక్కప్పుడు పొలం పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న సామాన్యమైన వ్యక్తి మాదిగల హాక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తూ అంచలంచలుగా తమ సామాజిక వర్గానికి ప్రత్యేక న్యాయం చేసుకునేందుకు మండల స్థాయి నుంచి నేడు నంద్యాల జిల్లా ఎమార్పీఎస్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడంతో పలు దళిత సంఘాలు హార్షం వ్యక్తం చేశాయి. ఆత్మకూరు మండలం బాఫణంతాపురం గ్రామానికి చెందిన ఎమార్ ీ ్పఎస్ మండల అధ్యక్షులు బుజ్జి గురువారం ఎమార్పీఎస్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడంతో నియోజకవర్గంలో పలువురు అభిమానులు, స్నేహితులు బుజ్జికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మాదిగల హాక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తూ నేడు ఆర్థికంగా బోలపేతం అవుతూ యువతకు ఆదర్శంగా నిలిచారు. అంబేద్కర్ హాక్కుల ఆశయ సాదన కోసం పాటుపడే నాయకుడిగా గుర్తింపు తెచ్చుకోవడంతో నేడు జిలాల వ్యాప్తంగా మరోసారి మాదిగల హాక్కుల కోసం పోరాడే నాయకుడిగా సమాజంలో ప్రత్యేక గౌరవం దక్కించుకున్నారు.

## అక్రమ మద్యం తయారీపై దాడులు...

**- ఒకరు అరెస్ట్... స్కూటీ సీజ్**

**ఆదోనిటౌన్, సెప్టెంబర్10, ప్రభాతవార్త ;** ఆదోని పట్టణంలోని బాలనాగన్న చెరువు వద్ద ఆదోనికి చెందిన బోయ చిన్నా అనే వ్యక్తి నాటుసారా తయారీ చేస్తుండగా గుర్తించి అరెస్టు చేసినట్లు సెబ్ సీఐ హరికిష్ణ ఆదివారం విలేకరులకు తెలిపారు. అక్కడే 300 లీటర్ల బెల్లం ఊటను, 15 లీటర్ల నాటుసారాయిని ధ్వంసం చేసి ఒక యాక్టివా స్కూటీని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలైన నాటుసారా తయారీ, అమ్మడం, కర్ణాటక మద్యం సరఫరా వంటి వాటిపై ప్రత్యేక నిఘా ఉంచి దాడులు చేస్తున్నామన్నారు. పూర్తి స్థాయిలో అరికడుతున్నట్లు సెబ్ సీఐ తెలిపారు. ఈ దాడుల్లో సెబ్ ఎస్ఐలు మధుసూదనరెడ్డి, శివప్రసాద్, పీసీలు శ్రీనివాస్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు సన్మానం




**ఆదోనిలీగల్, సెప్టెంబర్10, ప్రభాతవార్త ;** ఉజ్వల మిత్రమండల సభ్యులు అందరూ కలిసి మన తోటి స్నేహితులైన దాసు నాయక్ (ఎండీఓ), సత్య (హెచ్ఎం), కేశవ (మేనేజర్), ఐజే అమలనాథన్ (జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు)లకు స్థానిక కిడ్డీస్ పాఠశాలలో గద్వాల జిల్లా నోడల్ అధికారి హృదయ్‌రాజు అధ్యక్షతన ఘనంగా సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో స్నేమాన్ని పెంచు సేవలను పంచు అనే నినాదంతో చేస్తే నేటికీ సేవలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ సేవలను మరింత అభివృద్ధి దిశగా అడుగులు వేస్తామని, ఉజ్వల మిత్రమండలి అధ్యక్షులు ప్రేమ్‌కుమార్ చెప్పారు. ఆర్థిక కార్యదర్శి స్వామినాథ్, మాజీ అధ్యక్షుడు ప్రహ్లాద, సభ్యులు వెంకటేష్, రామన్న, సిద్ధ నరసింహ, రాజు, వి.శేఖర్, ఉరుకుందు, రమేష్, హనుమంతు, వీరన్న, సత్య తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని మండిగిరిలో ఉన్న ఆర్‌సీఎం బాలయేసు చర్చిలో విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ కోలా విజయరాజు ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అమల్‌నాథన్‌కి పూలమాలలు వేసి, శాలువాతో సన్మానించారు. ఆయన సేవలను కొనియాడారు.



## వెల్దుర్తిలో చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా నిరాహారదీక్షలు



**వెల్దుర్తి,సెప్టెంబర్10,ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆదివారం జిల్లాతెదేపా నాయకులు బొమ్మన శివశంకర్‌రెడ్డి,మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్ ఆధ్వర్యంలో వెల్దుర్తి,క్రిష్ణగిరి మండలాల తెదేపా నాయకులు,కార్యకర్తలు పదుల సంఖ్యలో సాముహిక నిరాహారదీక్షలు చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల పర్యటనలో ప్రజాసమస్యలపై పోరాటంలో ఉన్న తెదేపా జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడును సిఐడి అధికారులు,పోలీసులు కలిసి అక్రమంగా అరెస్టు చేసి విజయవాడ సిట్ కార్యాలయానికి శనివారం రోడ్డు మార్గంలో తరలించిన విషయం తెలిసిందే.అయితే ఎఫ్ఐఆర్‌లో చంద్రబాబునాయుడు పేరు లేదని న్యాయవాదులు వాదిస్తున్న,ఎలాంటి నోటీసు ఇవ్వకుండా అరెస్టు చేయడం దారుణమన్నారు.ఈ అరెస్టును తాము తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు.తమ నాయకున్ని ఎలాగైనా జైలుకు పంపాలని వైకాపా ప్రభుత్వం పట్టుబట్టిందన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఈ అక్రమ అరెస్టులన్నారు.అక్రమ అరెస్టులు,జైళ్ల తెదేపాను భయపెట్టలేవన్నారు. తమ నాయకుడికోసం పోరాటానికి సిద్దంగా ఉన్నామన్నారు.రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈ దీక్షలు చేపట్టామన్నారు.తెదేపా నాయకులు,కార్యకర్తలు రాబోవు రోజుల్లో మరిన్ని కష్టాలైనా ఎదుర్కొంటామని, ప్రజలంతా గమనిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా తెదేపా నాయకులు బొమ్మన శివశంకర్‌రెడ్డి, మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్,బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు, పుల్లగుమ్మి నాగేశ్వరరెడ్డి, గుంటుపల్లి ఈదుల వెంకటరాముడు,తెదేపా మండల ఉపాధ్యక్షులు చెర్లకొత్తూరు పుల్లయ్య,తెదేపా కర్నూలు పార్లమెంట్ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి యల్.వి.ప్రసాద్,కర్నూల్ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు వీరభద్రుడు,నాయకులు రామళ్లకోట రామక్రిష్ణ ఆచారి, తిరుమలేష్‌గౌడ్, మాజీ జడ్పీటిసి ఐజయ్య,రామళ్లకోట శశి,ఎర్రబజారు,తెలుగు యువత మండల అధ్యక్షులు సుధాకర్‌గౌడ్, నర్సాపురం రాముడు,మల్లెపల్లి రమణారెడ్డి, మురళిరెడ్డి, రాజశేఖర్, నాయుడు,రాఘవేంద్రగౌడ్, రాంబాబు, సూరాంజనేయులు,అభితేజగౌడ్,మహేష్,క్రిష్ణగిరి మండల నాయకులు దామోదర్, మోహన్, సుధాకర్,రామక్రిష్ణ,కాలేసాబ్,సుంకన్న,బ్రహ్మయ్య,సురేష్ తదితరులు పాల్గొన్నారు.


**DHONE MUNICIPALITY**

**E-Procurement Short Tender Notice**

Dhone Municipality, Poola Bazar, Dhone,
Telephone No 08516 - 223281,
e-mail id: mc.dhone@cdma.gov.in

E-Tender :
**Tender Notification No:-** Tender Notice No. 09/General Fund/2023-24, Dt.10/09/2023 of Dhone Municipality.

| | |
|---|---|
| **Name of the Grant** | General Fund 2023-24. |
| **No. of works** | Supply and delivery of Vaporized liquid chlorine gas and Ferric Alum for maintenance of Water supply in Dhone Municipality under General Funds. (1st Call) |
| **Last date and time of receipt of Tenders** | 18.09.2023 Time: 04:30 P.M |

E-Tender Website: https://tender.apeprocurement.gov.in
E-Mail ID for Clarifications / Communication: mc.dhone@cdma.gov.in
**Note:** Any addendum / corrigendum / bid clarifications / time extension shall be issued on the website only. No separate press notification shall be issued.
Contact: No's: 9949588370 & 9949588373.

Further details can be seen @e-procurement market place at **www.tender.apeprocurement.gov.in.**

Sd/-(R.Venkatarami Reddy)
Commissioner
Dhone Municipality

## నేడు జగనన్నకు చెబుదాం

**- స్పందన కార్యక్రమం కలెక్టరేట్‌లో**



**నంద్యాల, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** ప్రజలనుండి ఫిర్యాదులను స్వీకరించేందుకు సోమవారం పట్టణంలోని కలెక్టరేట్‌లోని వైఎస్‌ఆర్ సెంటినరీ హాలులో వినూత్న తరహాలో జగనన్నకు చెబుదాం- స్పందన కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు జిల్లా డా.మనజీర్ జిలాని సమూన్ ఆదివారం తెలిపారు. ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించే స్పందన కార్యక్రమం ఉదయం 9.30గంటల నుండి ప్రారంభమవుతుందని జిల్లా అధికారులు అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు. జిల్లా కేంద్రంతోపాటు మండల, నియోజకవర్గ, డివిజను స్థాయిల్లో కూడా యధాతథంగా స్పందన కార్య క్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## లోక కల్యాణం కోసం పల్లకీ ఉత్సవం

**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్10, ప్రభాతవార్త**

లోక కల్యాణం కోసం దేవస్థానం ఆదివారంనాడు రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారిసేవగా) జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోక కల్యాణాన్ని కాంక్షిస్తు అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతి పూజ జరిపించబడింది. అనంతరం శ్రీస్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

## బాలిక అదృశ్యం



**బనగానపల్లె, సెప్టెంబర్10, ప్రభాతవార్త:** మండలంలోని నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో గల పలుకూరు దేవనగర్‌కు చెందిన మోరె చిన్నబాబు కుమార్తె మోరె మాధవి అనే బాలిక అదృశ్యమైనట్లు ఎస్ఐ రామాంజనేయరెడ్డి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు మాధవి ఈనెల 8వ తేది రాత్రి తమ ఇంట్లో కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసిన అనంతరం నిద్రిస్తున్న సమయంలో ఇంటి నుంచి వెళ్లిపోయిందని ఈ మేరకు కుటుంబ సభ్యులు చుట్టుపక్కల, బంధువుల వద్ద విచారించిన ఆచూకీ లభించలేదని తల్లి మోరె చిన్నలక్ష్మిదేవి ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## రైతుల భూములకు సరిహద్దు రాళ్లు ఏర్పాటు

**- తహశీల్దార్**



**కొలిమిగుండ్ల, సెప్టెంబరు 10, ప్రభాతవార్త**

మండలంలోని వివిధ గ్రామాల్లో జగనన్న భూ హక్కు .. భూ రక్ష పథకంలో బాగంగా రీ సర్వే చేపట్టిన రైతుల భూములకు సంభంధించి సరిహద్దు రాళ్ల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు కొలిమిగుండ్ల మండల తహశీల్దార్ థోనీ ఆల్‌ఫ్రైడ్ పెర్కొన్నారు. మండలంలోని మీర్జాపురం, బి.ఉప్పలూరు, కొలిమిగుండ్ల తదితర రీ సర్వే చేపట్టిన గ్రామాల్లో ప్రభుత్వ భూములు, రైతుల భూములకు సంభంధించి శాశ్వత హక్కు కల్పించడంలో బాగంగా సరిహద్దు రాళ్ల ఏర్పాటు చేయడంతో పాటు, హక్కు పత్రాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే సరిహద్దు రాళ్లను అయా గ్రామాలకు చేర్చడం జరిగిందని, ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు వేగవంతంగా సరిహద్దు రాళ్ల ఏర్పాటు ప్రక్రియను నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ తెలిపారు.

## 'పశువులను రోడ్డుపైకి.. వదలరాదు -ఎస్ఐ'



**కొలిమిగుండ్ల, సెప్టెంబరు 10, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన కొలిమిగుండ్లతో పాటు మండలంలోని వివిధ గ్రామాల పశువుల యజమానులు పశువులను ఇష్టానుసారంగా రోడ్లపైకి వదలరాదని కొలిమిగుండ్ల ఎస్ఐ రమేష్‌రెడ్డి పెర్కొన్నారు. పశువులు రోడ్డుపైకి వదలడం వలన అవి ప్రధాన రహదారుల్లో వాహన చోదకులకు అసౌకర్యం కల్పించడం, ప్రజలపై దాడులు చేయడం వంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఎస్ఐ పెర్కొన్నారు. యజమానులు పశువులను ఇంటి వద్ద కట్టి వేయడం లేదా, యజమానులు వెంట వెళ్లి మేపుకోవడం చేయాలని అన్నారు. దీనిపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడానికి ఆటోలో మైకు ద్వారా ప్రచారం నిర్వహించారు.

## చంద్రబాబు అరెస్టుకు నిరసనగా నల్లబ్యాడ్జీలతో టీడీపీ నాయకుల నిరసన



**నంద్యాల విద్య, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** నంద్యాలలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టు అన్యాయం, అక్రమమని మాజీ మంత్రి ఫరూక్, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డిలు పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ ఆదివారం ఖలీల్ టాకీస్ ప్రాంగణంలో నల్లదుస్తులు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి వైసీపీ నాయకులకు నిద్రపట్టడం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ నాయకులపై దాడులు చేయడం, తప్పుడు కేసులు నమోదు చేయడం పరిపాటిగా మారిందన్నారు. చంద్రబాబుకు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి వైసీపీ నాయకులు తట్టుకోలేక పోతున్నారన్నారు. రాయలసీమ ప్రాంతంలో చంద్రబాబు పర్యటన విజయవంతం కావడం ప్రజల్లో వస్తున్న స్పందన చూసి చంద్రబాబును తప్పుడు కేసులతో అరెస్టు చేయడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. చంద్రబాబు వంటి సీనియరు నాయకులను అర్ధరాత్రి వచ్చి అరెస్టు చేయడం పోలీసులు అత్యుత్సాహం చూపడం విడ్డూరంగా ఉందన్నారు. అర్ధరాత్రి సమయంలో దొంగల్లా వచ్చి పోలీసులు అరెస్టు చేస్తారా.. అంటూ పేర్కొన్నారు. యువగళం లోకేష్ పాదయాత్రతో రాష్ట్ర వ్యాప్తంగా వస్తున్న స్పందన చూసి సీఎం జగన్మోహన్‌రెడ్డి తట్టుకోలేకపోతున్నాడని ఆరోపించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు అండగా ఉండాలని భయభ్రాంతులకు గురిచేస్తే ఇక్కడ భయపడే వారు ఎవరు లేరని పేర్కొన్నారు. రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబును గెలుపించుకోవాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏపీ. సుబ్బారెడ్డి, మనియార్ ఖలీల్, ఫిరోజ్, ఏవీఆర్.ప్రసాద్, నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్, న్యాయవాదులు తాతిరెడ్డి తులసిరెడ్డి, రామచంద్రరావు, మాజీ కౌన్సిలరు కొండారెడ్డి, కౌన్సిలర్లు జైనాబీ, శ్రీదేవి, నసీరా బేగం, మాబువలి, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్ట్‌కు నిరసనగా.. సామూహిక నిరాహార దీక్ష




**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్10, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆయన సతీమణి, రాష్ట్రథాయ్ బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి, ఆయన సోదరుడు బీసీ రామనాథరెడ్డిల ఆధ్వర్యంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణంలో గల రాఘవేంద్ర ఫ్యాన్సీ స్టోర్ దగ్గర సామూహిక నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కిల్‌డెవలప్‌మెంట్‌లో నిధులు దుర్వినియోగమయ్యాయని 2021లో కేసు నమోదు చేసినప్పటికి అప్పటి నుంచి ఇప్పటి వరకు ఛార్జ్‌షీటు వేయలేదని అంతేకాకుండా ఎఫ్ఐఆర్‌లో నారా చంద్రబాబునాయుడి పేరును పేర్కొనలేదని కేవలం ఆయన పై కక్షసాధింపు కోసం నిధులు కాజేశారని అభియోగం మోపి చంద్రబాబునాయుడును ఒక్కరోజైనా జైలులో ఉంచాలనే వైసీపీ ప్రభుత్వం లక్ష్యమేరకు పోలీసులు పనిచేస్తున్నారని వారు ఆరోపించారు. చంద్రబాబునాయుడు ఉమ్మడి రాష్ట్రంలో సుదీర్ఘ కాలం ముఖ్యమంత్రిగా పనిచేశారని, రాష్ట్రం విడిపోయిన తరువాత ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా ఎన్నికకావడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఆయన 45ఏళ్ల రాజకీయ జీవితంలో ఒక్క కేసు కూడా లేని నిప్పులాంటి మనిషి అని వారన్నారు. ఇటువంటి వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి పై అభియోగం మోపి అరెస్ట్ చేయడం దుర్మార్గమైన చర్య అని వారన్నారు. నారా లోకేష్ పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, నారా చంద్రబాబు నాయుడు చేపడుతున్న బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమానికి వస్తున్న జనసంద్రాన్ని చూసి వైసీపీకి వెన్నులో వణుకుపుట్టిందని ఈ కార్యక్రమాలతో తెలుగుదేశం పార్టీకి వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇలాంటి దుశ్చర్యాలకు పాల్పడుతున్నారని వారన్నారు. వెంటనే నారా చంద్రబాబు నాయుడు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్రమంతాట తెలుగుతమ్ముళ్ల ఆధ్వర్యంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ రామనాథరెడ్డి సతీమణి బీసీ మహేశ్వరమ్మ, కాపులపల్లె సర్పంచ్ తులసిరెడ్డి, పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, టీడీపీ యువనాయకులు కాత్రెడ్డి మల్లికార్జునరెడ్డి, బనగానపల్లె నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాం, బొబ్బల రామమద్దిలేట రెడ్డి, నుశి విష్ణువర్ధన్‌రెడ్డి, కార్పెంటర్ షబ్బీర్, వెల్‌కమ్ ఫోటోస్టూడియో అల్తాఫ్, బీసీ మదనభూపాల్‌రెడ్డి, అవుకు టీడీపీ నాయకులు దంతెల రమణ, నరసింహారెడ్డి, టిప్‌టాప్ కలాం, క్లాత్‌స్టోర్ శంకరయ్య, మాజీ ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి మురళీమోహన్‌రెడ్డి, విజయ్‌భాస్కర్‌రెడ్డి, గుళ్లదుర్తి హరి, ఎస్సీ సెల్ కృష్ణనాయక్, టీడీపీ పట్టణ ఉపాధ్యక్షులు దూదేకుల కాశింబాబు, నంద్యాల పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి ఎర్రబోలు పవన్‌కుమార్‌రెడ్డి, యనకండ్ల ఖాదర్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టుపై గూడూరులో రెండు చోట్ల రిలే నిరాహార దీక్షలు

**- నిరసనలో కూడా... వర్గ పోరు రాజకీయాలు**



**గూడూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టు అయిన టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన రిలే నిరాహార దీక్షల్లో భాగంగా గూడూరులో టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్షలు చేశారు. అయితే ఈ దీక్షలు గూడూరు పట్టణంలో రెండు చోట్ల నిరాహార దీక్షలు చేపట్టడం గమనార్హం. గూడూరులో నెలకొన్న వర్గపోరులో భాగంగా మాజీ కేంద్ర మంత్రి, రాష్ట్ర తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షుడు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి వర్గానికి చెందిన టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్షలను చేపట్టారు. అలాగే కోడుమూరు నియోజకవర్గంలోని సినియర్ తెలుగు దేశం పార్టీ నేత ఎదురూర్ విష్ణువర్ధన్‌రెడ్డికి చెందిన వర్గంలోని టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్షలను నిర్వహించారు. రెండు చోట్ల జరిగిన ఈ దీక్షలకు నియోజకవర్గంలోని కోడుమూరు, గూడూరు, సి.బెళగల్ మండలాలకు చెందిన టీడీపీ శ్రేణులు ఇక్కడ జరిగిన దీక్షల్లో పాల్గొన్నారు. ఈ శిబిరాలకు జిల్లా మాజీ టీడీపీ అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మరో వర్గం నిర్వహించిన శిబిరంలో టీడీపీ నేత డి. విష్ణువర్ధన్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రెండు చోట్ల పార్టీ నాయకులు టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టును తీవ్ర స్థాయిలో ఖండించారు. రాష్ట్రంలో సైకో రాజ్యం నడుస్తుందన్నారు. రాష్ట్రంలో తమ నేతకు వస్తున్న ప్రజాధరణను చూసి ఓర్వలేకనే నేడు బాబును అరెస్టు చేయించారన్నారు. సుధీర్ఘ రాజకీయ చరిత్ర కల్గిన చంద్రబాబు నాయుడుకు ఇలాంటి చౌకబారు రాజకీయాలను లెక్క చేయరని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కక్ష పూరితమైన రాజకీయాలకు పాల్పడుతున్నారని, ఇలాంటి పాలనకు రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో కోట్ల వర్గంకు చెందిన టీడీపీ నాయకులు ఆకేపోగు ప్రభాకర్, సుధాకం రెడ్డి, సుందర్‌రాజు, గజేంద్ర గోపాల్‌లు ఉన్నారు. అదే విధంగా విష్ణు వర్గంలో నిర్వహించిన శిభిరంలో రేమట సురేష్, బుడ్డంగలి, షాషా, రామాంజినేయులు, రేమట వెంకటేశ్వర్లు, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

## నిరాహార దీక్ష చేస్తున్న మాజీ ఎమ్మెల్యే



**వెలుగోడు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. సి.యం.జగన్‌మోహన్‌కి 2024లో జరిగే ఎన్నికల్లోల తన ఓటమి తప్పదని ఆరాచకాలకు పాల్పడుతున్నారని వారు విమర్శించారు. రిలే దీక్షలు చేస్తున్న వారికి వెలుగోడులో నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ పాల్గొని సంఘీబావం తెలిపారు. ఈ కార్యక్రమంలో స్తానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపి ఎన్ని కుట్రలు చేసినా చంద్రబాబును ఏమీ చేయలేరు



**-టిడిపి ఇంచార్జ్ తిక్కారెడ్డి**

**మంత్రాలయం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** వైసిపి ప్రభుత్వం చంద్రబాబుపై ఎన్ని కుట్రలు చేసినా చంద్రాబబును ఏమీ చేయలేరని టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి అన్నారు. టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ఆదివారం మంత్రాలయంలో సామూహిక నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం, సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చంద్రబాబుకు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక అక్రమ కేసులు పెట్టడం జరిగిందన్నారు. ఈ ముఖ్యమంత్రి పాలన రాక్షస పాలనలా సాగుతోందన్నారు. నీకు దమ్ముంటే మీ బాబాయిని చంపిన వారిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలన్నారు. చంంద్రబాబును వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, మండల కన్వీనర్ పన్నగ వెంకటేష్, వ్యాసప్పస్వామి, తెలుగు యువత నాయకులు దివాకర్‌రెడ్డి, చెన్నబసప్ప, గోపాల్‌రెడ్డి, చావడి వెంకటేష్, అమర్‌నాథ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, విజయరామిరెడ్డి, దశరథరాముడు, అబ్దుల్, వట్టెప్ప నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి నిర్మాణానికి శ్రీకారం చుట్టిన గౌడ కులస్థులు

**- ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి**

**- గుడి నిర్మాణానికి 26 సెంట్ల స్థలాన్ని ఉచితంగా అందజేసిన దొంత వెంకటేశ్వర్ల దంపతులను సన్మానించిన ఎమ్మెల్యే**



**బనగానపల్లె, సెప్టెంబర్10, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణ శివార్లలో గల రవ్వలకొండ వద్ద బనగానపల్లె నియోజకవర్గం గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ గుడి నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆదివారం హాజరయ్యారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని గౌడ సంఘం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఘనస్వాగతం పలికారు. అనంతరం భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ రేణుకాఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి 26సెంట్ల స్థలాన్ని ఉచితంగా అందించిన దొంత వెంకటేశ్వర్లు, భారతి దంపతులను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పూలమాలువేసి శాలువకప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని గౌడ సంఘం పెద్దలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గంలోని గౌడ కులస్థులు అంటే కాటసాని కుటుంబ సభ్యులని కాటసాని కుటుంబ సభ్యులంటే గౌడ కులస్థులని అందరికి తెలిసిన విషయమేనని ఈ సందర్భంగా మరొకసారి గుర్తు చేశారు. అదే విధంగా కాటసాని కుటుంబానికి కష్టసుఖాల్లో ఎప్పుడు కూడా గౌడ కులస్థులు వెన్నంటి ఉన్నారని ఆయన తెలియజేశారు. గౌడ కులస్థులకు ఈత వనాల అభివృద్ధికి, ఏర్పాటుకు తన వంతు సహాయసహకారాలు అందజేస్తానని అలాగే ఈతవనాల అభివృద్ధి, కృషి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. గౌడ కులస్థులకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్థులు ఈడిగ పెద్ద వెంకటరమణ గౌడ్, చిన్న వెంకటరమణ గౌడ్, దేవుడు, వాయునందగౌడ్, గౌడ సంఘం స్టేట్ సెక్రటరీ నారాయణ గౌడ్, పసుపల గ్రామ సర్పంచ్ మోహన్‌గౌడ్, విజయగౌడ్, రామచంద్రగౌడ్, కొండయ్యగౌడ్, కిట్టయ్య గౌడ్, నాగార్జునగౌడ్, వెంకటసుబ్బయ్య గౌడ్, పెద్దపాపోడు, శేఖర్ గౌడ్, రామాంజనేయగౌడ్, శివగౌడ్, రమణగౌడ్, పెద్దఎత్తున గౌడ కులస్థులు, మహిళలు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడును రిమాండ్‌కు తరలించడంతో తెలుగుతమ్ముల అగ్రహం

**: ఆత్మకూరు పట్టణంలో కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేసిన టిడిపి నాయకులు**

**: కర్నూలు - గుంటూరు జాతీయ రహదారిపై ఆందోళనలు**

**: జగన్ పాలనలో నిజాయితి పరులు జైలుకు దొంగలు రాష్ట్ర పాలన**

**ఆత్మకూరు సెప్టెంబర్10, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును సిఐడి అధికారులు అరెస్టు చేసి ఆదివారం ఏసిబి కోర్టు ముందు హాజరు పర్చడంతో 15 రోజులు రిమాండ్‌కు తరలించిన నేపధ్యంలో తెలుగు తమ్ములు కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేస్తు కర్నూలు - గుంటూరు జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాల మేరకు పార్టీ సీనియర్ నాయకులు శ్రీశైలం ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ వంగాల శివరామిరెడ్డి, మైనార్టీ సెల్ నంద్యాల జిల్లా నాయకులు కలిముల్లా, పట్టణ అధ్యక్షులు వేణు, మండల అధ్యక్షులు శివప్రసాద్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, రాష్ట్ర మైనార్టీ నాయకులు నాగూర్‌ఖాన్, తెలుగు యువత నాయకులు పప్పిల్ మున్నా సిఎం డౌన్ డౌన్ అంటూ ఎన్‌టిఆర్ విగ్రహం ముందు అంబేద్కర్ సర్కిల్ కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలుగు తమ్ములు మాట్లాడుతూ రాష్ట్రంలో నిజాయితి పరులను జైలుకు పంపించడమే జగన్ పరిపాలన కొనసాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరిగే రాజకీయాల పరిణామాల దృష్ట్యా వైసిపి ప్రభుత్వంలో తీవ్రమైన వ్యతిరేకత రావడంతో రాజకీయ కుట్రతోనే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు అక్రమ అరెస్టులు చేయించడం సరైంది కాదన్నారు. రాష్ట్రంలో దొంగల పాలన కొనసాగుతుంటే ప్రశ్నించే వారే కరవైయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు షఫివుల్లా, బాపణంతాపురం ప్రసాద్, ఆర్ సతీష్‌బాబు, అమలాపురం మాజీ సర్పంచ్ రవీంద్రబాబు, శ్రీపతిరావుపేట సుబ్బారెడ్డి, ఇందిరేశ్వరం వెంకటరావు, వెంకటాపురం ఎస్సీ సెల్ నాయకులు వెంకటరమణ, పలువురు కార్యకర్తలు, తదితరులు పాల్గోన్నారు.



# చంద్రబాబు అరెస్టుకు నిరసనగా రిలే నిరాహార దీక్షలు



**ఆదోనిటౌన్, సెప్టెంబర్10, ప్రభాతవార్త ;** మాజీ సీఎం చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనంగా ఆదోనిలో ఆదివారం టీడీపీ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. చంద్రబాబునాయుడిపై పెట్టిన అక్రమ కేసులకు నిరసనగా ఆదోనిలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ శ్రేణులంతా కలిసి దీక్షలు చేపట్టారు. దీక్షాశిబిరంలో సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు, టీడీపీ శ్రేణులను మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మీనాక్షినాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచకపాలన సాగుతుందని, 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిపై ఈవిధంగా అక్రమ కేసులు పెట్టి సైకో ఆనందం పొందడం జగన్‌కే చెందిందన్నారు. రాష్ట్రంలోని పోలీసు వ్యవస్థ కూడా జగన్‌రెడ్డి సైకో ఇజాన్ని సంతృప్తి పరచడంలో నిమగ్నమయ్యిందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుంచి చంద్రబాబునాయుడిని టీడీపీ శ్రేణులను ఏవిధంగా ఇబ్బంది పెట్టాలో దానిపైనే దృష్టి పెట్టడం జరిగిందన్నారు. పాలన మీద గానీ, అభివృద్ధి మీద కానీ దృష్టి పెట్టలేదన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబునాయుడికి ప్రజలు బ్రహ్మరథం పడతారని, సీఎంను చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కర్నూలు జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి భూపాల్‌చౌదరి, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.